17 వ
సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,23 ఫిబ్రవరి 2024

విస్తృత సేవలు అందించడమే లక్ష్యంగా వాలంటీర్ల విధులు

పగటి కలలు కంటున్న టీడీపీ –జనసేన

ఏలూరు, మేజర్ న్యూస్ :వాలంటీర్ ఉద్యోగం అంటే పోస్ట్ మెన్ ఉద్యోగం కాదని విస్తృతమైన సేవలందించడమే వారి లక్ష్యంగా పనిచేస్తున్నారని మాజీ ఉపముఖ్యమంత్రి ఏలూరు శాసన సభ్యులు ఆళ్ల నాని అన్నారు.ఏలూరు నగర పరిధిలో పనిచేస్తున్న వారి సేవలను గుర్తించి వాలం టీర్లకు వందనం కార్యక్రమం ఏలూరులో డిసి ఎంఎస్ పంక్షన్ హాలులో గురువారం నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అధ్యక్షతన జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆళ్ల నాని మాట్లాడుతూవాలంటీర్లపై ప్రతిపక్ష నాయకులు సంఘ విద్రోహశక్తులు, వుమన్ ట్రాపింగ్ లకు పాల్పడుతున్నారని నీచమైన ఆరోపణలు చేశారని నాని అన్నారు.ఎన్నికల్లో గెలుస్తామని టీడీపీ,జనసేన నేతలు పగటి కలలు కనవద్దని నాని సలహా ఇచ్చారు. మరో 30 సంవత్సరాలు జగన్మోహన్ రెడ్డే ముఖ్య మంత్ర ని ఆళ్ల నాని అన్నారు వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లకు సేవా వజ్ర, రత్న , సేవా మిత్ర అవార్డుల ప్రదానోత్సవం చేసి సన్మానించారు.ఈ కార్యక్రమం లో ఏలూరు పార్లమెంట్ ఇంచార్జి కారుమూరి సునిల్ కుమార్ యాదవ్.నగర అభివృద్ధి సంస్థ చైర్మెన్ బొద్దాని శ్రీనివాస్.నగర కమీషనర్ సంక్రాంతి వెంకట కృష్ణ,కో ఆప్షన్ సభ్యులు మున్నుల జాన్ గురునాద్.పొలిమేర హరికృష్ణకార్పొరేటర్లు, 1495 మంది వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

27న బిజెపి ప్రజా పోరు సభ

ముఖ్యఅతిథి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్

ఏర్పాట్లను పరిశీలించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి... రాష్ట్రంలో ఎక్కడనుండైనా పోటీకి సిద్ధమని ప్రకటన

ఏలూరు, సూర్య బ్యూరో : పొత్తుల విషయం ఎలా ఉన్నా భారతీయ జనతాపార్టీ కార్యకర్తలుఅందరూఎన్నికల ప్రక్రియ లో నిమగ్నమయ్యారని, వచ్చే ఎన్నికల్లో బిజెపిని శక్తివంతం గా తీర్చిదిద్దేందుకు సిద్ధమయ్యారుఅనిబిజేపిరాష్ట్ర అధ్యక్షురా లు దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. ఈనెల 27న ఏలూరు లో ప్రజా పోరు పేరుతో నిర్వహించనున్న బహిరంగ సభలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పాల్గొంటున్న నేపథ్యంలో సభ నిర్వహించనున్న ఏలూరులోని ఇండోర్ స్టేడియం ప్రాంగణాన్ని గురువారం బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జి,బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ(తపన)చౌదరితదితరులు పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసినవిలేకరులసమావేశంలో పురంధే శ్వరి మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో ప్రజా పోరుపేరుతో రాష్ట్రవ్యాప్తంగా యాత్ర చేపట్టబోతున్నామని, ఈ యాత్ర ద్వారా ఆంధ్ర రాష్ట్రానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏమి చేసిందో చెప్పబోతున్నామని అన్నారు. కస్టర్ల ద్వారా బూత్ కమిటీలను ఏర్పాటు చేశామని, ఈనెల 27న రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఏలూరు వస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అన్ని స్థానాల్లో పోటీ చేసేందుకు బిజెపి సిద్ధంగానే ఉందని, కేంద్రం పార్టీఆదేశాలమేరకుతాము నడుచుకుంటా మని అన్నారు. తాను ఎంపీ, ఎమ్మెల్యే ఏ స్థానానికి పోటీ చేయాలనేది అధిష్టానం నిర్ణయిస్తుందని వారి ఆదేశాల మేరకు పోటీ చేస్తానని అన్నారు. జగన్ మద్యపాన నిషేధం అన్నారని ఎక్కడ అది జరగలేదన్నారు. ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. బిజెపి ప్రజా పోరు యాత్రలో వైసిపి మోసాలను ప్రజల ముందు ఉంచి నిలదీస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షులు షేక్ బాజీ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరి లక్ష్మీనారాయణ, జిల్లా బిజెపి అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్, ఏలూరు పార్లమెంట్ కన్వీనర్ కృష్ణ ప్రసాద్, ఉంగుటూరు నియోజకవర్గ కన్వీనర్ శరణాల మాలతీ రాణి జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

ఏలూరు,మేజర్న్యూస్ : ఏలూరు జిల్లాలో ఎస్ఎస్సి,ఇంటర్మీడియట్,డిఎస్సి,టెట్ పరీక్షలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్రాష్ట్ర విద్యాశాఖమంత్రిబొత్సా సత్యనారాయణ కు తెలిపారు. తాడేపల్లిలోని విద్యాశాఖ కార్యాలయం నుంచి గురువారం ఇంటర్మీడియట్,10వ తరగతి,డీఎస్సి,టెట్ పరీక్షలపై జిల్లా కలెక్టర్ లతో స్కూల్ ఎడ్యుకేషన్ కమీషనర్ సురేష్ కుమార్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమీషనర్ సౌరబ్ గౌర్, విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ తో కలిసి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్ ఎస్ సి., ఇంటర్మీడియట్, డిఎస్సి,టెట్ పరీక్షలకు సుమారు 50 లక్షల మంది విద్యార్థులు హాజరవుతున్నారని అన్నారు. జిల్లా విద్యా శాఖాధికారి ఎస్.అబ్రహం,జిల్లా పరీక్షల నిర్వహణ అసిస్టెంట్ కమీషనర్ శ్రీకాంత్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి ప్రభాకరరావు, రవాణా శాఖాధికారి శ్రీహరి, నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డా.మాలతీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లు గుర్తించాలి

– జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ ఆదేశం

భీమవరం,మేజర్న్యూస్:జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేందుకు సమస్యాత్మక,అతి సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను, ప్రాంతాలను గుర్తించి వెంటనే నివేదికను అందజేయాలని సెక్టార్ అధికారులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ ఆదేశించారు. గురువారం స్థానిక వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ, జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారావు,సెబ్ ఏఎస్పి ఎటీవీ రవికుమార్ సంయుక్తంగా జిల్లాలోని ఆర్డీవోలు, తాహసిల్దార్‌లు, సెక్టార్ అధికారులతో వర్నలబిలిటీ, క్రిటికల్ పోలీస్ స్టేషన్లు,ప్రాంతాలు గుర్తింపు పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని విధాల చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సంబంధిత నివేదికను ఈనెల 28 లోపుగా అందజేయాలన్నారు. జిల్లాలో మొత్తం 1,461 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వీటిలో వర్నలబిలిటీ పరిధిలోనికి 184 కేంద్రాలు,క్రిటికల్ పరిధిలోనికి 215 పోలింగ్ స్టేషన్ల ను ప్రాథమికంగా గుర్తించడం జరిగిందన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సెబ్ ఏఎస్పీ ఏటివి.రవి కుమార్,ఎలక్షన్ తహశీల్దారు సి.హెచ్ దుర్గాప్రసాద్,ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దారు యం.సన్యాసి రావు,సిఐ లు పివిజి తిలక్,యన్.చలపతి రావు,తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ మహిళల స్వయం ఉపాధికి తపన ఫౌండేషన్ కృషి

గారపాటి రేణుక చౌదరి

కామవరపుకోట, మేజర్న్యూస్: కుట్టు శిక్షణ ద్వారా మహిళలు తమ కుటుంబానికి ఆర్థిక చేయూత అందించవచ్చు అని గారపాటి రేణుక చౌదరి అన్నారు. కామవరపుకోట, కొత్తూరు లలో తపన ఫౌండేషన్ ద్వారా ఉచిత కుట్టు శిక్షణ పొందిన సుమారు 100 మంది మహిళలకు సర్టిఫికెట్లను తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి చౌదరి సతీమణి రేణుక చౌదరీ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా రేణుక చౌదరీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మహిళలకు ఉపాధి అవకాశాలు పెంపొందించాలనే లక్ష్యంతో తపన ఫౌండేషన్ ద్వారా చేపట్టిన పలు సహాయ కార్యక్రమాల్లో కుట్టు శిక్షణ కూడా ఒకటి అన్నారు. ప్రస్తుత తరుణంలో ప్రతిభతో పాటు నైపుణ్యం, కొత్తదనంతో ముందుకు సాగితే మహిళలకు టైలరింగ్ ద్వారా ఆదాయ మార్గాలు మెండుగా ఉన్నాయన్నారు. తపన ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థుల చదువు కోసం సహాయం, ఆధ్యాత్మిక భావనలను పెంపొందించడం కోసం జీవం కోల్పోయిన ఆలయాల పునర్నిర్మాణం, జానపద కళలను ప్రోత్సహించడం కోసం కోలాటం భజన వంటి కార్యక్రమాలు, యువత చెడు మార్గాల వైపు దృష్టి మార్గదర్శకుండా వాలీబాల్, క్రికెట్ కిట్లు అందజేస్తున్నా మన్నారు. రానున్న రోజులలో ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా గారపాటి చౌదరి పోటీలో ఉంటారని అందరూ ఆశీస్సులు అందచేయాలని రేణుక చౌదరి కోరారు. ఈ కార్యక్రమంలో తపన ఫౌండేషన్ సభ్యులు నరకుళ్ళ అషా, గణేష్, లక్ష్మీనారాయణ, టైలరింగ్ శిక్షకురాలు లక్ష్మీ, బిజెపి నాయకులు అంబికా బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

త్వరలో పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిక

ప్రకటించిన మాజీ మంత్రి కొత్తపల్లి

నర్సాపురం రూరల్,మేజర్న్యూస్: గత కొంతకాలంగా మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు రాజకీయ కవితవ్యంపై అనేక ఊహాగానాలు వచ్చాయి. మేధావులు సైతం ఆయన ఏపార్టీలో చేరతారో అనే విషయం చెప్పలేకపోయారు. గడచిన ఎన్నికలలో వైసీపీ పార్టీలో చేరి ఆ పార్టీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు గెలుపుకు కృషి చేశారు. ఏడాది క్రితం నూతనంగా ఏర్పడిన జిల్లాలలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా కేంద్రాన్ని భీమవరం తరలించారు అంటూ ఈ విషయంలో ముదునూరి ప్రసాద్ రాజు నరసాపురంకి అన్యాయం చేశారని ఆ పార్టీ నుండి బయటకు వెళ్లిపోయారు. అప్పటినుండి ఏ పార్టీలో చేరకుండా తటస్థంగా ఉండిపోయారు. ఎన్నికల సమీపిస్తున్న వేళ కొత్తపల్లి సుబ్బారాయుడు ఏ పార్టీలో చేరుతారు అనే విషయంపై పెద్ద ఎత్తున చర్చ జరగడంతో పాటు, పత్రికలు,చానల్లో కూడావార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో త్వరలో జనసేన పార్టీలో చేరనున్నట్లు వెల్లడిం చారు. పదవుల కన్నా, ప్రజాసేవ కు ప్రాధాన్యతనిస్తూ పవన్ కళ్యాణ్ కార్యక్రమాలు చేస్తున్నారని సుబ్బారాయుడు అన్నారు. రైతులను ఆదుకునేందుకు పవన్ కళ్యాణ్ సొంత సొమ్ము యిచ్చారని, ఉద్దానం కిడ్నీ బాధితులు, రాజధాని సమస్య తదితర వాటిపై ఆయన పోరాటం ఈ రాష్ట్రానికి ఉపయోగపడిందన్నారు. రాబోయే ఎన్నికలలో జనసేన భాగస్వామ్యంతోటి రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడుతుందని కొత్తపల్లి ధీమా వ్యక్తం చేశారు. మంచి రోజు చూసుకుని పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జనసేనలో చేరనున్నట్లు ప్రకటించారు. విలేకరుల సమావేశంలో ఆయన సోదరుడు మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్‌తో పాటు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహుడు కళ్యాణం

పట్టు వస్త్రాలు సమర్పించిన హోం శాఖ మంత్రి తానేటి వనిత

ద్వారకాతిరుమల,మేజర్న్యూస్:స్వయంభూ శ్రీలక్ష్మ నరసింహ స్వామి దివ్య కళ్యాణ మహోత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత, ఆలయ ఫౌండర్ ట్రస్ట్ సభ్యులు నివృత్తి రావు స్వామివారికి సాంప్రదాయ పద్యముగా పట్టు వస్త్రాలను సమర్పించారు.శ్రీవారి ప్రధాన దేవాలయానికి దత్త దేవాలయమైన ఐ.ఎస్.జగన్నాధపురం లోని సుందరగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో ఈ నెల 20వ తేది నుంచి ప్రారంభమై కళ్యాణోత్సవాలు 25వ తేదీ తో ముగియనున్నట్లు ఆలయ ఈ ఓ వేంద్ర తినాధరావు తెలిపారు.ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం ఆలయ దిగువ కళ్యాణ మండపాన్ని ఆలయ పరిసరాలను సుబ్రపరిచి అరటిబోదులు, మామిడి తోరణాలు, విశేష పుష్పమాలికులతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు, వేద పండితులు మంత్రోచ్ఛారణలతో వేదికపై స్వామి అమ్మవార్లను ఉంచి అర్చకులు స్వామివారిని పెండ్లి కుమారునిగాను అమ్మవార్లను పెండ్లి కుమార్తెలను అలంకరించి శుభ సమయానికి స్వామి అమ్మవార్ల శిరస్సులపై జీలకర్ర బెల్లంధరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిత్య హోమములు, మూలమంత్ర హవనములు, వేదపారాయణం,ఆలయ అర్చకులు పండితులు ఘనంగా నిర్వహించారు.కల్యాణోత్సవం సందర్భంగా ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని అనంతరం ఆలయ ఆవరణలో నవగ్రహ మండపం లోని నవగ్రహాలకు ప్రత్యేక పూజులు జరిపినట్లు ఆలయ అర్చకులు సంతోష్ శర్మ తెలిపారు.భక్త జనం స్వామివారిని దర్శించుకుని దాతలు ఏర్పాటుచేసిన శ్రీ స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ క్రమంలో ఆలయ సిబ్బంది,మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

రోడ్ల అభివృద్ధికి నిధులుచురుగ్గా పనులు

ప్రభుత్వ విప్ ముదునూరి

నరసాపురం రూరల్, మేజర్న్యూస్ : నియోజక వర్గంలో రోడ్లు అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటా యించడంతో నియోజక వర్గంలో పలు రహదారులు నిర్మాణ పనులు చురుకుగా జరుగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు.గురువారం మండలంలోని చిట్టవరం గ్రామంలో రూ:30, లక్షలతో నిర్మాణ జరుగుచున్న సిమ్మె ంటు రహదారి పనులను ప్రసాదరాజు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల్లో నాణ్యత లోపతో రోడ్లు నిర్మించడం వల్ల భారీ వర్షాలకు దెబ్బ తినటంతో వాటి పునరుద్ధులపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం నుండి కోట్లాది రూపాయలు నిధులను మంజూరు చేయించి నియోజకవర్గం రహదారులన్నీ నిర్మించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే కొన్ని రహదారులను పూర్తి చేసుకుని ప్రారంభించడం జరిగిందని అన్నారు. మరి కొన్ని రహదారులు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. నిర్మాణాల్లో ఎటువంటిలోపాలు లేకుండా న్యాయతతో చేయటం జరుగుతుందని చెప్పారు.

ప్రధాన రహదారులతో పాటు గ్రామాలకు అనుసంధానం మైన రహదారులను త్వరలో పూర్తిచేసుకుని ప్రారంభించడం జరుగుతుందని ప్రసాదరాజు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ సర్పంచ్ తాడి లక్ష్మణరావు, ఎంపీటీసీ నక్క లక్ష్మీనారాయణ, పిఎసి సి డైరెక్టర్ చల్లా సత్యనారాయణ, కొల్లా శ్రీనివాస్, పంచాయితీరాజ్ ఏఈ వైవి నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

కాలా భవన నిర్మాణానికి కలెక్టర్,జెసి శంఖుస్థాపన

ఏలూరు,మేజర్న్యూస్ : ఏలూరు జిల్లా కలెక్టరేట్ ఆవరణలో 61లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న కాంపిటీషన్ అథారిటీ ఫర్ ల్యాండ్ అక్విజిషన్ (కాలా) విభాగం భవన నిర్మాణ పనులకు గురువారం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణితో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జాతీయ రహదారుల శాఖకు సంబంధించి కాంపిటీషన్ అథారిటీ ఫర్ ల్యాండ్ అక్విజిషన్ (కాలా) విభాగం కార్యాలయం నూతన భవనం నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేయడం జరిగిందన్నారు.భవన నిర్మాణ పనులను జిల్లా గృహ నిర్మాణ శాఖకు అప్పగించారు. కార్యక్రమంలో గృహనిర్మాణశాఖ పీడీ రవి కుమార్, విజిలెన్స్ ఎస్పి కరణం కుమార్, ఏలూరు ఆర్డీవో.ఎన్ .ఎస్.కె.ఖాజావలి,డి.ఎస్.పి వెంకటేశ్వరరావు ఐసిడిఎస్ పిడి పద్మావతి,డిఎంసివిల్ సప్లైస్ మంజుభార్గవి,గృహ నిర్మాణశాఖ ఈఈ రమణమూర్తి,డిఈ రామకృష్ణ.కాంట్రాక్టర్ తులసీరామ్ పాల్గొన్నారు.

కొవ్వలి ఫౌండేషన్, ఇన్నోవేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

నర్సాపురం, మేజర్ న్యూస్ : కొవ్వలి ఫౌండేషన్ ఇన్నోవేషన్ సంస్థాగత అభివృద్ధి కేంద్రం సంయుక్తంగా కెరీర్ గైడెన్స్ పై అవగాహనా సదస్సుకు నిర్వహించారు. స్థానిక వై ఎన్ కళాశాల పీజీ సెమినార్ హాల్లో గురువారం జరిగినఈ కార్యక్రమానికి కొవ్వలి ఫౌండేషన్ కోశాధికారి కె. జయలక్ష్మీ ముఖ్య అతిదిగా విచ్చేసి మాట్లాడుతూ 'ప్రస్తుత పోటీ ప్రపంచంలో నైపుణ్యాలను పెంపొందించుకొని స్టార్ట్ అప్స్ ను నెలకొల్పడం ద్వారా ఉద్యోగాలను కల్పించ వచ్చని, దానితో పాటే విద్యార్థిని విద్యార్థులు వారి కాళ్ళ మీద వారు బ్రతక వచ్చని, అ%శీ%తర్జాతీయ సంస్థలలో ఉద్యోగం పొందాలంటే క్రొత్త కోర్సులలో చేరడం ద్వారా విషయ పరిజ్ఞానం పెంపొందించుకోవచ్చనిఅన్నారు. అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీని ఉపయోగించుకొని, టాలెంట్ ని మెరుగు పరుచుకుని, కెరియర్ ని అభివృద్ధి చేసుకోవచ్చని' సూచించారు. నేను ఈ కళాశాల విధ్యార్థినే, ఈ రోజు ఇలా మీ ముందు నిలబడగలిగానంటే ఇక్కడే నేను ఎన్నో విషయాలను నేర్చుకుని అభివృద్ధి చెందగలిగానని గర్వంగా చెప్పగలనుఅన్నారు.మీలో ఎవరైనా ఏదైనా స్టార్టప్ మొదలు పెట్టె ఉద్దేశ్యాముంటే కొవ్వలి ఫౌండేషన్ మీకు సహాయ సహకారాలు అందచేస్తుందని' అన్నారు. ఈ కళాశాల ఇన్నోవేషన్ %డ% ఇన్నోవేషన్ %డ% సంస్థాగత అభివృద్ధి కేంద్రం నిర్వహించిన 'బిజినెస్ ఐడియా కాంపిటీషన్' లో గె లుపొందిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు, ప్రైజ్ లు అందచేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.చింతపల్లి కనకారావు మాట్లాడుతూ, కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మన్ కొవ్వలి యతిరాజ రామమోహన్ నాయుడు సమాజానికి చేసే సేవలను కొనియాడారు. కళాశాల డీన్ డా.గంధం శ్రీ రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ బెజవాడ వెంకటరత్నం, ఎం.బి.ఎ డిపార్టుమెంటు హెడ్ డా. ఆర్. పార్థసారధి, హెచ్.ఆర్.డి. డైరెక్టర్ డా. సి.హెచ్. శ్రీనివాస్, యన్ ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్. యకొబ్, డా. అందే వెంకట రమణ, ఎడిషనల్ కంట్రోలర్ జి రంగబాబు, పి.వి.సుబ్బారావు, కె.కల్పన, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, యన్ ఎస్.ఎస్. వాలంటీర్స్ విధ్యార్థిని విధ్యార్థులు పాల్గొన్నారు.

మిలటరీ మాధవరంలో సందడి చేసిన వరుణ్ తేజ్

తాడేపల్లిగూడెం, మేజర్న్యూస్: తాడేపల్లిగూడెం మండలం మిలటరీ మాధవరం లో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ సందడి చేశాడు. ఆపరేషన్ వాలంటైన్ చిత్రం ప్రచారంలో భాగంగా చిత్ర విభాగానికి చెందిన సభ్యులు మాధవరం చేరుకొని సందడి చేశారు. సినీ నటులను చూసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు అభిమానులు తరలివచ్చారు. వీరితో పాటు జనసేన నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నటుడు వరుణ్ తేజ్ మాట్లాడుతూ ఎందరో సైనికులు సరిహద్దుల్లో ప్రాణాలకు తెగించి కాపలా కాశి మన దేశాన్ని రక్షిస్తున్నారు. వారి సంరక్షణ వల్లే మనం సుఖంగా సంతోషంగా ఉండగలుగుతున్నామని వారి సేవలు వెలకట్టలేనివని సైనికుల సేవలను కొనియాడారు.

మాజీ సైనికులతో వరుణ్ తేజ్ కొంతసేపు ముఖాముఖి మాట్లాడారు. ముందుగా అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి వీర జవాన్ల కుటుంబ సభ్యులతో మాట్లాడారు. సైనికులుగా వారు ఎదుర్కొన్న సమస్యలను, వారు పాల్గొన్న యుద్ధాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత చిరంజీవి యువత రాష్ట్ర కార్యదర్శి గట్టు గోపికృష్ణ , పుల్లా బాబి, సుబ్రహ్మ ణ్యం రైతు సోమరాజు అడపా ప్రసాద్ బండారు నాగరాజు రుద్రా రమేష్ శేఖర్ బెల్లంకొండ చిన్న పలువురు పాల్గొన్నారు

ఎన్నికల ప్రణాళికలలో కౌలు రైతుల సమస్యలు చేర్చాలి

ఏలూరు,మేజర్‌న్యూస్ : ఏప్రిల్‌లో జరగనున్న రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో పోటీ చేయనున్న రాజకీయ పార్టీలు తమ ఎన్నికల ప్రణాళికలలో రాష్ట్రంలో కౌలు రైతులకు సంబంధించిన సమస్యలను చేర్చాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం,రైతు సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో కౌలు రైతుల సమస్యలతో కూడిన 12 పేజీల బుక్‌లెట్ ను రైతు,కౌలు రైతు సంఘాల నాయకులు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి డేగ ప్రభాకర్ ఏలూరు,జిల్లా కార్యదర్శి రాయంకుల లక్ష్మణరావు,ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంత కృష్ణ,సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ రాష్ట్రంలో సాగు భూమిలో 70 శాతం సాగు దారులలో 80 శాతం వరకు కౌలు రైతులే పంటలు పండిస్తున్నారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గన్ను వెంకట్రావు,జిల్లా సహాయ కార్యదర్శి తక్కెళ్ళపాటి ప్రసాద్ బికేఎంయు జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు,ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస డాంగే,జిల్లా నాయకులు భజంత్రీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శ్రీ పెద్దింటి అమ్మవారి హుండీలు లెక్కింపు

కైకలూరు, మేజర్‌న్యూస్ : కైకలూరు మండలం కొల్లేటికోట గ్రామంలో శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానం నందు హుండీలను గురువారం వి.సుధాకర్ తనిఖీ అధికారి దేవాదాయ ధర్మదయ శాఖ గుడివాడ వారి పర్యవేక్షణలో హుండీలను తెరచి అందులో వచ్చిన కానుకలను లెక్కించగా 66 రోజులకు రూ.8,05,944 ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి కె.వి గోపాలరావు ఒక ప్రకటనలో తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు వుడిముడి సుబ్బరాజు , నేపల వీరకుమారి, మద్దల సుబ్బలక్ష్మి, ఇంటి ఇందిరమ్మ, మరియు పందిరిపల్లి గూడెం గ్రామస్తులు రెవెన్యూ అధికారి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులు

ఇళ్ల స్థలాల ప్రక్రియను వేగవంతం చేయాలి
జర్నలిస్టులపై దాడులు జరిపే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
పాలకొల్లులో జరిగిన జిల్లా ఏపీయూడబ్ల్యూజే కార్యవర్గ సమావేశం డిమాండ్

పాలకొల్లు,మేజర్‌న్యూస్: జిల్లాలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకి అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సమావేశం కోరింది. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియను వేగవంతం చేయాలని తీర్మానించింది. పాలకొల్లు లైన్స్ క్లబ్ మినీ హాల్లో పాలకొల్లు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన జిల్లా కార్యవర్గ సమావేశానికి పాలకొల్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు విన్నకోట వెంకటరమణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా వేదికపై ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎస్‌వి సాయిబాబా, ప్రధాన కార్యదర్శి గజపతి ప్రసాద్, కోశాధికారి ముత్యాల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి తులా భాస్కరరావు, జిల్లా చిన్న పత్రికల అధ్యక్షులు కాగిత సూర్యనారాయణ, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు జక్కం శెట్టి శ్రీనివాస్, పాలకొల్లు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎమ్ ఎన్ వి సాంబశివరావు, పాలకొల్లు ప్రెస్ క్లబ్ కోశాధికారి తోట రాంబాబు ఆశీనులయ్యారు. జిల్లాలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను సమావేశం తీవ్రంగా ఖండిస్తూ బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరింది.జర్నలిస్టుల పిల్లలకు విద్యా ఫీజు రాయితీ ఉత్తర్యులు కచ్చితంగా అమలు జరగాలని, జిల్లా కమిటీ సొంత భవన నిర్మాణం జరుపుకునేందుకు, కమిటీ తరఫున ఐడి కార్డులు అందజేత, ప్రెస్ క్లబ్ కు కృతజ్ఞతలు తెలపడం వంటి అంశాలను సమావేశం తీర్మానించింది. జిల్లా అధ్యక్షుడు సాయిబాబా మాట్లాడుతూ ఇటీవల కాలంలో జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయని, ఇటువంటి సంఘటనలపై జిల్లా కమిటీ ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఇదే సమయంలో ముందుగా ప్రెస్ క్లబ్ లు స్పందించాలని అప్పటికి సమస్య పరిష్కారం కాకపోతే జిల్లా కమిటీ ఆపైన రాష్ట్రస్థాయి కమిటీలు దృష్టికి తీసుకు వెళ్తే బాగుంటుందని సూచించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గజపతి వరప్రసాద్ జిల్లా కమిటీ భవిష్యత్ కార్యక్రమాలను వివరించారు. జిల్లా కోశాధికారి శ్రీనివాస్మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యలపై ప్రస్తావించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన వెంకటరమణ మాట్లాడుతూ పాలకొల్లులో ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ తొలి సమావేశాన్ని ఏర్పాటు చేసినందుకుపాలకొల్లు ప్రెస్ క్లబ్ తరఫున కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజే, ఎలక్ట్రానిక్ మీడియా, చిన్న పత్రికల జిల్లా కార్యవర్గ ప్రతినిధులను పాలకొల్లు ప్రెస్ క్లబ్ తరఫున శాలువా కప్పి పూలమాల వేసి సత్కరించారు. జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి పులపర్తి నరసింహారావు (నాని), జిల్లా చిన్న పత్రికల కార్యదర్శి పమ్మి ఏడుకొండలు, జిల్లా కార్యవర్గ ప్రతినిధులు, పాలకొల్లు ప్రెస్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రామ వాలంటీర్లకు అభినందన పురస్కారాలు

పాలకొల్లు,మేజర్‌న్యూస్:ఎంపీడీవో కార్యాలయంలో పాలకొల్లు నియోజకవర్గ పరిధి గల పాలకొల్లు మండలం, యలమంచిలి మండలం, పోడూరు మండలం, గ్రామ వాలంటీర్లకు సేవమిత్ర, సేవవజ్ర, సేవరత్న ,అభినందన పురస్కారాలు గురువారం గుడాల శ్రీహరి గోపాలరావు చేతుల మీదుగా అందచేసి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి స్థాపించిన వాలంటీర్స్ వ్యవస్థ చాలా అద్భుతం , ప్రతి వాలంటీర్స్ సైనికులు లా పనిచేస్తున్నారు, గత ప్రభుత్వంలో మనకి ఏదన్నా సమస్య వచ్చి గవర్నమెంట్ ఆఫీస్ చుట్టూ తిరిగి తిరిగి నీరసం వచ్చేదిగాని పని మాత్రం జరిగేది కాదు.కానీ జగనన్న ప్రభుత్వం వచ్చిన తరువాత ఉదయం 6 గంటలకు ఫించనులు అందజేస్తున్నారు అన్నారు,ఈ కార్యక్రమంలో పాలకొల్లు ఎంపీపీ చిట్టూరి కనకమహాలక్ష్మి, ఎలమంచిలి ఎంపీటీసీ రావూరి వెంకటరమణ బుజ్జి, మాజీ డి సి ఎం ఎస్ చైర్మన్ ఎడ్ల తాతాజీ , కర్ర జై సరిత, కోట రత్నం రాజు, పెద్ద గోపురం చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, జోగి వెంకటేశ్వరరావు,గవరపేట గ్రామ సర్పంచ్ పొలిమేర వెంకటేశ్వరరావు, మైకేల్ రాజు, విప్పర్తి ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో పై సమీక్ష నిర్వహించిన కమిషనర్

నర్సాపురం, మేజర్ న్యూస్ : మార్చి 3వ తేదీన జరగబోవు పల్స్ పోలియో నిర్వహణపై మున్సిపల్ కమిషనర్ డాక్టర్ వెంకటేశ్వర రావు గురువారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0-5 సం. వయస్సు మద్య గల పిల్లలందరికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించవలెనని అన్నారు. దీనికి తగ్గ ప్రణాళిక తయారు చేయవలసినదిగా వైద్యశాఖ సిబ్బందిని ఆదేశించారు . ప్రతీ వార్డులోను 0-5సం. వయస్సు మద్య గల పిల్లలందరి వివరాలను సేకరించి ది.03-03-2024 వ తేది జరుగు పల్స్ పోలియో కార్యక్రమములో వారందరికి పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజము కోసం ప్రభుత్వము చేసే ప్రయత్నాన్ని విజయవంతము చేయవలసినదిగా కమిషనర్ కోరారు. 40.బూత్ లలో ఉదయం 7.00 గం.లకు పల్స్ పోలియో కార్యక్రమము మొదలై సాయంత్రము 5.00 గలు వరకు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమములో డా.వి యస్ సి హెచ్ స్వరూప్ (నోడల్ ఆఫీసరు) యూపీహెచ్ డాక్టర్స్ మోహన, పి .సోనియా, డా.సత్యభూషణ్, హెల్త్ సూపర్ వైజర్లు, ఏ యన్ యమ్ లు, పురపాలక సంఘ.డి ఈ రమేష్ బాబు, శానిటరీ ఇన్ స్పెక్టరు ప్రభాకర అప్పారావు, హెల్త్ అసిస్టెంటు జ.వి.వి.యస్.పాత్రుడుతదితరులు పాల్గొన్నారు.

తూర్పు తాళ్లులో మొక్కలు నాటిన స్వర్ణాంధ్ర యాజమాన్యం

నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ : మండలంలోని సీతారాంపురం స్వర్ణాంధ్ర కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో "హెల్తీ యూత్ ఫర్ హెల్త్ ఇండియా" కార్యక్రమం వారం రోజులుగా తూర్పు తాళ్లు గ్రామంలో నిర్వహిస్తున్నారు. గురువారం ముగింపు సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యాసంస్థల డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, కోశాధికారి కొండవీటి త్రినాధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. ప్రభుత్వ పాఠశాల ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందించారు.సర్పంచ్ కే. పద్మారావు ,ఉప సర్పంచ్ పి.నాగరాజు ఎంపీటీసీ బి.హనుమంతు, పి.రాంబాబు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.సురేష్ కుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వి.మాణిక్యాలరావుపాల్గొన్నారు.

మాతృభాషను ప్రేమిస్తే అన్యభాషలను ద్వేషించటం కాదు

తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్: మాతృభాషను ప్రేమించడం అంటే ఇతర భాషలను ద్వేషించటం కాదని విశ్రాంత ప్రధాన అధ్యాపకుడు, భాషావేత్త, నటుడు వాడ్రేవు సుందర్రావు పేర్కొన్నారు. తెలుగు సాహితీ సమాఖ్య స్వర్ణోత్సవాలలో భాగంగా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం ముగింపు వేడుకలు స్థానిక వాసవి జూనియర్, డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించారు. సభకు సమాఖ్య అధ్యక్షుడు మండా బ్రహ్మాజీ అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి ఫైలు శ్రీనివాసరావు సభను నిర్వహించారు. సుందర రావు మాట్లాడుతూ తెలుగు భాషను అమ్మలాగ ప్రేమించాలని ఇతర భాషలలో కూడా ప్రావీణ్యం సంపాదించాలని అప్పుడే సమగ్ర అభివృద్ధిని సాధించగలమని చెప్పారు. బివిఆర్ కళాకేంద్రం వ్యవస్థాపకుడు బుద్దాల వెంకట రామారావు, తగరంపూడి మురళీ కృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ తదితరులు మాట్లా డారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు అంశాలలో పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేశారు. గోదావరి ప్రభాకర శాస్త్రి, పూర్వాధ్యక్షుడు సూరంపూడి వెంకటరమణ, సమాఖ్య కోశాధికారి మండవల్లి చెన్న నాగేంద్రరావు , సహాయ కార్యదర్శి కొమ్మన అప్పారావు , వాసవి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మద్దాల రామకృష్ణ, పిటి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

అటవీ శాఖ ఉద్యోగులకు వన అభివృద్ధిపై శిక్షణ

జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్: అటవీ శాఖ ఉద్యోగులకు అడవులలో ఉన్న చెట్ల పెంపకం వాటి అభివృద్ధిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు రాష్ట్ర ఫారెస్ట్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్లు వి శ్రీహరి గోపాల్, ఎస్ రవిశంకర్ తెలిపారు. గురువారం రాజమండ్రి అకాడమీ నుండి 54 మంది నూతన ఫారెస్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు. అడవుల్లో పెంచే మొక్కలను సహజ సిద్ధంగా పెరిగే చెట్లను ఏ విధంగా లెక్కించాలి వాటి రక్షణను ఎలా కల్పించాలి అనేదానిపై ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం ఉద్యోగ బాధ్యతలు అప్పగించనున్నట్లు తెలిపారు. అటవీ భూములు ఏ విధంగా ఉన్నాయి వాటిలో ఏ రకమైన మొక్కలు వేస్తే ఎక్కువ అభివృద్ధి చెందుతాయో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించినట్లు వారు తెలిపారు. టేకు, జామాయిల్, వెదురు ఇతర అటవీ జాతుల ప్లాంటేషన్ ను ఏ విధంగా వృద్ధి చెందుతాయో వివరించామని తెలిపారు. మొక్కలు వేసిన దగ్గర నుండి హార్వెస్టింగ్ అయ్యేవరకు వాటి సంరక్షణ చర్యలు కూడా ముఖ్యమని అన్నారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లకు ఏడవ బ్యాచి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లకు 10వ బ్యాచ్ శిక్షణ ఇవ్వటం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ఫారెస్ట్ అధికారి ఎస్.కె వల్లి జీలుగుమిల్లి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ జి మారేష్ సిబ్బంది ఏ రాఘవులు, ఎస్.కె రహమత్ పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడులు అరికట్టాలి

డీఎస్పీకి వినతి పత్రం

నరసాపురం, మేజర్ న్యూస్ : విధినిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు చట్టపరమైన చర్యలు చేపట్టడంతో పాటు, వారి రక్షణ కోసం ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని కోరుతూ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో గురువారం డీఎస్పీ రవి మనోహరాచారి, సబ్ కలెక్టర్ కార్యాలయం ఏవోలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగాఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ సభ్యులు,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఇజ్రాయెల్ మాట్లాడుతూ ఇటీవల కాలంలోవిలేకరులపై, ఫోటోగ్రాఫర్లపైదాడులు పెరిగిపో యాయని ఆందోళన వ్యక్తం చేశారు.స్వయంగా ముఖ్యమంత్రి పాల్గొన్న సభలో ఫోటోగ్రాఫర్‌ను వి చక్షణారహి తంగా దాడి చేశారని అన్నారు. రాష్ట్రంలో అనేక చోట్ల ఈ దాడులు జరిగాయని, ఎన్నికల ఏడాది కావటంతోపాత్రికేయుల రక్షణకుప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. దాడులకు పూనుకున్న వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి నాయుడు మారుతీ రావు, మద్దాల మురళీధర్, వెంకటేశ్వరరావు, కుమార్, నాని, గంటానందరాజు, సూర్యనారాయణతదితరులు పాల్గొన్నారు.

వివిధ పరీక్షల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లు

భీమవరం,మేజర్‌న్యూస్ :జిల్లాలో వివిధ పరీక్షల నిర్వహణకు అన్ని ముందస్తు ఏర్పాట్లను చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ తెలిపారు. గురువారం తాడేపల్లిలోని విద్యా శాఖ కార్యాలయం నుంచి గురువారం ఇంటర్మీడియట్, 10వ తరగతి, డీఎస్సి, టెట్ పరీక్షలపై జిల్లా కలెక్టర్ లతో స్కూల్ ఎడ్యుకేషన్ కమీషనర్ సురేష్ కుమార్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమీషనర్ సౌరబ్ గౌర్, విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ తో కలిసి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మాట్లాడుతూ జిల్లాలో పరీక్షలు నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మార్చి 18 నుండి మార్చి 30 వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షలకు 21వేల341 మంది రెగ్యులర్ విద్యార్థులు,6,085 మంది ఫెయిల్ అయిన విద్యార్థులు మొత్తం 27,426 మంది హాజరుకానున్నట్లు తెలిపారు. అలాగే ఇంటర్మీడియట్ పరీక్షలకు 35,949 మంది హజరుకానుండగా వీరిలో ప్రథమ సంవత్సరం జనరల్ 16,017 మంది, ఒకేషనల్ 1,789 మంది, ద్వితీయ సంవత్సరం జనరల్ 16,362 మంది,1వేల781 మంది ఒకేషనల్ ఉన్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఎఎస్పీ వి.భీమారావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకట రమణ, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఇన్స్పెక్షన్ అధికారి కె.చంద్ర శేఖర బాబు, ఇంచార్జి విద్యాశాఖ అసిస్టెంటు కమీషనరు యన్. సత్యనారాయణ, డిఐఇవో ఏ.నాగేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో రైతులపై పోలీసు కాల్పులకు వామపక్ష పార్టీల నిరసన

ఏలూరు,మేజర్‌న్యూస్ : కనీస మద్దతు ధర కోసం ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రైతులపై బిజెపి, మోడీ ప్రభుత్వం పోలీసు కాల్పులు జరపటాన్ని ఖండిస్తూ ఏలూరులో వామపక్ష పార్టీలు ధర్నా నిర్వహించాయి. గురువారం ఏలూరు పాత బస్టాండ్ సెంటర్ వద్ద సిపిఎం,సిపిఐ,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలు ఆందోళన చేపట్టాయి. ఈ కార్యక్రమానికి సిపిఐ ఏలూరు ఏరియా కార్యదర్శి యు.హేమశంకర్, సిపిఎం కార్యదర్శి పి.కిషోర్ అధ్యక్షతన ఈ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.రవి,సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,న్యూ డెమోక్రసీ ఏలూరు కార్యదర్శి బద్ద వెంకట్రావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె శ్రీనివాస్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్ మాట్లాడుతూ పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని ఆందోళన చేస్తున్న అన్నదాతల పై మోడీ నిరంకుసత్వ ప్రభుత్వం పోలీసులు కాల్పులు జరపడాన్ని ఖండించారు. నిన్న ఢిల్లీలో రైతులపై జరిపిన కాల్పుల్లో సుబ్ కరణ్ సింగ్ అనే రైతు మరణించారని, 30 మందికి పైగా రైతులు గాయపడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి డివిడి ప్రసాద్,చేతివృత్తిదారుల జిల్లా కన్వీనర్ పి.ఆదిశేషు,సిపిఎం జిల్లా నాయకులు బి.సోమయ్య, సిపిఐరాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వం్రావు నాయకులు కురెళ్ళ వర ప్రసాద్, పుప్పాల కన్నబాబు, కొండేటి బేబీ, జిల్లా కార్యవర్గ సభ్యురాలు, మావూరి విజయ, కొల్లూరి సుధారాణి, తెర్లాపు శ్రీను,ఎం. ఏ.హకీమ్, భజంత్రీ శ్రీనివాస్,29వ డివిజన్ కార్యదర్శి గొర్లి స్వాతి,ఉప్పులూరి లక్ష్మి,భవాని, షరీఫ్, డీజే వీర్ల జగన్నాధం, బేతా శంకర్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు కాకినానిఏలూరునగర అధ్యక్షులు ఎం.క్రాంతి,సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు యర్రా శ్రీనివాసరావు,ముంగము అప్పారావు, మంగరాజు రాము,సురేష్,కోరాడ అప్పారావు,తదితరులు పాల్గొన్నారు.

కాటన్ పార్కులో పనులు పరిశీలించిన చైర్పర్సన్ కమిషనర్

నర్సాపురం,మేజర్ న్యూస్: స్థానిక 29వ వార్డులో ఉన్నా కాటన్ పార్క్‌లో 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపడుతున్న అభివృద్ధి, సుందరీకారణ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, కమిషనర్ డాక్టర్ వెంకటేశ్వరరావు పరిశీలించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని, నియోజకవర్గంలోని ప్రజలంత సాయంత్రం సమయంలో సేద తీరేందుకు ఇక్కడకు వస్తున్నారని, వేసవిని దృష్టిలో ఉంచుకొని మరింత మంది ఇక్కడికి వచ్చేందుకు ఆహ్లాదకరంగా తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. వీరి వెంట మున్సిపల్ సిబ్బంది, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

ఛాంబర్స్ కళాశాల విద్యార్థుల పారిశ్రామిక సందర్శన

పాలకొల్లు,మేజర్ న్యూస్ : స్థానిక బిఆర్ఆర్ అండ్ జి కే ఆర్ ఛాంబర్స్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ద్వితీయ, తృతీయ సంవత్సర బిబిఏ విద్యార్థులు కోర్స్ సర్క్యూలం లో భాగంగా గురువారం ఖండవల్లిలో గల రవళి స్పిన్నింగ్ మిల్స్,జయలక్ష్మి ఫెర్టిలైజర్స్ ఇండస్ట్రీ వెళ్లారు. నూతన విద్యా విధానంలో భాగంగా పరిశ్రమల్లో సందర్శన ద్వారా విద్యార్థులకు పరిశ్రమల్లో వాతావరణం, కాటన్ ఏ విధంగా తయారవుతుంది, వ్యవసాయానికి ఉపయోగపడు ఫెర్టిలైజర్స్ ఏ విధంగా తయారు చేస్తున్నారో అని పరిశీలించారు. ఈ ఇండస్ట్రియల్ టూర్లో కామర్స్ మేనేజ్మెంట్ స్టడీస్ అధ్యాపకులు ఉషారాణి,సత్యవేణి తదితరులు పర్యావేక్షకులుగా ఉన్నారు.

తప్పులను ఎత్తి చూపితే మీడియాపై దాడులా

– మాజీ ఎమ్మెల్యే బండారు

నరసాపురం, మేజర్ న్యూస్ :తప్పులను ఎత్తి చూపితే మీడియా పై దాడులు చేస్తారా అని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో పాత్రికేయ మిత్రులపై, మీడియా కార్యాలయాలపై వైసిపి శ్రేణులు చేస్తున్న దాడిని ఆయన ఖండించారు. ఈ సందర్భంగా బండారు మాధవ నాయుడు మాట్లాడుతూ మీడియా పై వైసిపి మూకలు చేస్తున్న దాడులు హేయమైన చర్య అని ఆన్నారు. వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని నిర్భయంగా నిలదీస్తున్న పత్రికలను చూస్తుంటే జగన్ అండ్ కో కు వణుకు పుడుతోందని ఈ చర్యల బట్టే అర్థమవుతోందని ఆన్నారు. వైసిపి ప్రభుత్వం ఆరంభం నుండి మీడియా గొంతు నొక్కెందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆన్నారు. ప్రజాస్వామ్యం లో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని ఆన్నారు. ప్రజలకు అన్ని విషయాలను అందించే బాధ్యత మీడియాకు ఉందని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే హక్కు ప్రధాన పాత్రికేయులదేనని అన్నారు. పత్రిక స్వేచ్ఛను హరించేందుకు వైసిపి శ్రేణులు కుట్ర పన్నుతున్నారని,ఈ చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చెంపాటి సత్యనారాయణ రాజు, కొండేటి శ్రీను, చాగంటి సురేష్, చాగంటి నరేంద్ర,కాజహేమ,మోసుగంటిశేఖర్‌బాబు,చల్లానాగరాజు పాల్గొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్న పోలీసులు

కైకలూరు, మేజర్‌న్యూస్ : జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి,డిఎస్పి ఈ శ్రీనివాసులు యొక్క ఆదేశాలపై ఈ రోజు కైకలూరు రూరల్ సీఐ కృష్ణ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై తలారి రామకృష్ణ రాబడిన సమాచారం మేరకు కైకలూరు మండలం శృంగవరప్పాడు గ్రామంలో భలే వెంకటేష్ తండ్రి నాగార్జున(37) అతని వద్ద తనిఖీలు నిర్వహించగా 162 మద్యం సీసాలను గుర్తించినారు. అక్రమ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు వీటి విలువ 33,200 రూపాయలు అని వాటిని స్వాధీనం చేసుకుని భలే వెంకటేష్ అతనిపై పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లుగా సిఐ కృష్ణ కుమార్ తెలియ చేసినారు.

ఏలూరు ఎంపీగా బిజెపి నేత గారపాటిని గెలిస్తే డబుల్ ఇంజన్ అభివృద్ధి

ప్రముఖ జబర్దస్త్ కళాకారుడు అదిరే అభి

నూజివీడు, మేజర్‌న్యూస్: కేంద్రంలో మూడోసారి మోడీ ప్రధాని కావడం ఖాయమని ఏలూరు ప్రాంత అభివృద్ధికి గారపాటి చౌదరినీ ఏలూరు పార్లమెంటు సభ్యునిగా గెలిపించుకుంటే డబుల్ ఇంజన్ అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రముఖ జబర్దస్త్ కళాకారుడు అదిరే అభి అన్నారు. జబర్దస్త్ టీమ్, సినీ గాయకులతో కూడిన బృందం గురువారం నూజివీడు టౌన్ తోపాటు నూజివీడు మండలంలోని దేవర గుంట, గొల్లపల్లి, పల్లెర్లమూడి గ్రామాల్లో బిజెపి తరుపున ప్రచారం నిర్వహించింది. ప్రధాని మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి, 16 సంవత్సరాలగా తపన ఫౌండేషన్ ద్వారా గారపాటి చౌదరి చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ పలు ప్రశ్నలను అడిగి జవాబు చెప్పిన వారికి బహుమతులను అందజేశారు.జబర్దస్త్ కళాకారులు అదిరే అభి, అప్పారావు, బాబీ, వినోద్ (వినోదిని), ఇమ్మాన్యుయేల్ పలు కామెడీ స్కిట్లు వేసి అలరించారు. సినీ గాయని గాయకులు వినూత్న, అరుణ్ కౌండిన్య లు పాటలు పడి స్థానికులల్లో ఉత్సాహం నింపాయి. బిజెపి గుర్తు, పార్టీ చేపట్టిన కార్యక్రమాలు, గారపాటి చౌదరి గురించి ప్

పత్రికా విలేకర్లపై దాడి హేయమైన చర్య

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెన్నేటి సురేష్ మాదిగ

నరసాపురం, మేజర్ న్యూస్:రాబోయే ఎన్నికల్లో ఓడిపోతాననే భయంతోనే సీఎం జగన్ తన అనుచరులను రెచ్చగొట్టి మీడియా, ప్రతిపక్ష పార్టీల నాయకులపై దాడులను ప్రేరేపిస్తున్నారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెన్నేటి సురేష్ మాదిగ ధ్వజమెత్తారు. జగన్ పాలనలో ఏపీలో శాంతి భద్రతలు దెబ్బతిన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కర్నూలులో ఈనాడు కార్యాలయంపై వైకాపా ఎమ్మెల్యే అనుచరుల మూకదాడిని తీవ్రంగా ఖండించారు. ఇటీవల ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్, టీవీ5 విలేకరిపై జరిగిన దాడిలో వారు తీవ్రంగా గాయపడ్డారన్నారు. ఇలాంటి ఘటనలు అనాగరిక చర్యలకు పరాకాష్ట అని పేర్కొన్నారు. పత్రికా కార్యాలయంపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అన్యాయాలను, దోపిడీని ప్రశ్నించిన వారిపై దాడులకు దిగడం అధికార పార్టీకి వెన్నతో పెట్టిన విద్యేనని మండిపడ్డారు.

మధుర రెస్టారెంట్ వద్ద దాసరి రిలాక్సింగ్ పాయింట్ ప్రారంభం

జంగారెడ్డిగూడెం,మేజర్న్యూస్ : నూతనంగా ఇక్కడి అశ్వారావు పేట రోడ్లో వినాయకుడి గుడి వద్ద స్థానిక మధుర రెస్టారెంట్ పక్కన గలస్థలంలో దాసరి రిలాక్సింగ్ పాయింట్‌ను స్థలం యజమానులు డా.దాసరి సువర్ణ సుజాత,దాసరి ఇందిర గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిఎస్‌సి నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యజమానులు సుజాత,ఇందిర మాట్లాడుతూ తమ తల్లి తండ్రులు రిటైర్డ్ ఏఎస్ఐ దాసరి రాజారత్నం, దాసరి జ్ఞాన రత్నం జ్ఞాపకార్థం కోనేరు శివ అనే వ్యక్తి కి ఉపాధి నిమిత్తం రిలాక్సింగ్ పాయింట్ ఇచ్చామని వివరించారు.650 గజాల ఈ సైట్‌లో భవన నిర్మాణం కోసం మున్సిపాలిటీకి దరఖాస్తు చేసామని పర్మిషన్ రాగానే నిర్మాణం చేపడతామని తెలిపారు.

అణగారిన అభాగ్యుల అభ్యున్నతికి

మరో ముందడుగు వేసిన హీల్ సంస్థ

అగిరిపల్లి,మేజర్ న్యూస్: మండల పరిధి తోటపల్లి గ్రామ శివారులో గల హీల్ పేరడైజ్ సంస్థ అధినేత ఇంగ్లాండ్‌లో స్థిరపడిన డా.కోనేరు సత్యప్రసాద్‌చే 1983లో స్థాపించబడిన హీల్ (హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ఫర్ ఆల్) స్వచ్ఛంద సేవాసంస్థ గత 32 సంవత్సరాలుగా సామాజిక సేవ మరియు సాధికారత పట్ల తిరుగులేని నిబద్ధతలో గణనీయమైన విజయాన్ని సాధిస్తూ నిరుపేదలు మరియు అనాథలకు సాధికారత కల్పించడానికి హీల్‌విద్యాసంస్థల ను విశ్వవిద్యాలయహోదా ప్రతిపాదనకు మార్గదర్శక మార్గంగా బసవయ్య కోవెలమూడి హీల్ అడ్మినిస్ట్రేటివ్ సెంటర్ ను గురువారం కోవెలమూడి దుర్గాదేవి ప్రారంభించారు.ఈ సందర్భంగా దుర్గాదేవి మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక నేపథ్యంతో సంబంధం లేకుండా ప్రతివ్యక్తి తనపూర్తి సామర్థ్యాన్ని చేరుకునేసమాజాన్ని సృష్టించడంలో భాగముగా, ఇప్పటివరకు 16 వేలమంది విద్యార్థులను తీర్చిదిద్దిందన్నారు. అనంతరం జరిగిన అలేఖ్య హీల్ ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సెంటర్ యొక్క శంకుస్థాపన వేగే శ్రీనివాసరావు,వాణి లచేతులమీదుగా నిర్వహించారు. ఇది ఒక ప్రత్యేకమైన కేటగిరీ కింద డీమ్డ్ టుబి యూనివర్శిటీని స్థాపించే దిశగా ఒక ముఖ్యమైన అడుగని తెలిపారు.ఈ ఉత్తేజకరమైన ప్రయత్నం విద్యను అభివృద్ధి చేయడం మరియుకృత్రిమ మేధస్సులో ఆవిష్కరణలను పెంపొందించడం కోసం హీల్‌యొక్కఅంకితభావాన్ని, ఉన్నత విద్యా రంగంలో పరివర్తనాత్మక మార్పులకు మార్గం సుగమం చేస్తుందని,అదేవిధముగా క్రీడలలో నైపుణ్యాన్ని పెంపొందించడానికి మరియు సమాజంలో శారీరక శ్రేయస్సునుపెంపొందించడానికి రూపొందిం చిన అత్యాధునిక సదుపాయం వీరభద్రరావు యలమంచిలి హీల్ సెంటర్ ఫర్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్ శంకుస్థాపన యలమంచిలి శుభాకర్ దంపతుల చేతులమీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేసినప్రముఖసంఘ సేవకులు, శాంత బయోటెక్ సంస్థ వ్యవస్థాపకులు మరియు పద్మభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వేలాది మంది అనాథలకు, అంధులకు, దివ్యాంగులకు అండగా నిలిచిన హీల్ సంస్థ సేవల అత్యంత ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమాలలో హీల్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.కోనేరు సత్యప్రసాద్, ఉపాధ్యక్షులు జి.డి.వి. ప్రసాదరావు, కార్యదర్శి తాతినేని లక్ష్మీ, కోశాధికారి మార్గాని. రామచంద్రరావు, హీల్ ఇండియా అధ్యక్షులు రామావతార్ యాదవ్ ఐ పి ఎస్, క్యాంపస్ చైర్మన్ పిన్నమనేని ధనప్రకాష్, డైరెక్టర్లు టి.భాస్కర్, వైఏ చౌదరి, సిహెచ్ చలపతిరావు, మలినేని రంగప్రసాద్, సిఈఓ కూరపాటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు ఆసుపత్రిలో సమస్యలపై జడ్పి చైర్ పర్సన్ సమీక్ష

ఏలూరు,మేజర్న్యూస్ : ఏలూరు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో వైద్యశాఖ అధికారి,జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్‌తో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలుపై సమీక్ష నిర్వహించినారు. సమీక్షలో జిల్లా ప్రధాన ఆస్పత్రి ఏలూరు నందు పలు సమస్యలను ప్రస్తావించుచూ ముఖ్యంగా ఆస్పత్రులో ఎమ్మార్పై స్కానింగ్ కొరకు జరుగుతున్న జాప్యము,సదరం సర్టిఫికెట్లు కొరకు వచ్చే పేషెంట్లు రోజుల తరబడి వేచి ఉండటం,ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ విధానంలో సమయం తీసుకుంటానికి గల కారణాలు, ఓపి నిర్దేశిత సమయం దాకా నిర్వహించకపోవడం వంటి సమస్యలపై ఏలూరు ప్రధాన ఆసుపత్రిసూపర్నెంట్‌వారుచర్యలు తీసుకొనవలసి నదిగా కోరారు.ఈ సమావేశం హాస్పటల్ నందు సెక్యూరిటీ సిబ్బందిని ఎక్కువకాలం నుండి పనిచేయుచున్నందున ఒకేచోట పనిచేయకుండా షిఫ్ట్ లవారీగా రొటేషన్ మార్చవలసిందిగా ఆదేశించారు.అవుట్ పోస్ట్ వద్ద పోలీసు సిబ్బందిని ఎక్కువ మందిని నియమించుటకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానిలో కెఎస్ఎస్ సుబ్బారావు సిఈఓ పాల్గొన్నారు.

28న 'గూడెం'లో టీడీపీ - జనసేన ఉమ్మడి సభ

ప్రాంగణాన్ని పరిశీలించిన నేతలు

పెంటపాడు,మేజర్న్యూస్: పెంటపాడు మండలం పత్తిపాడు గ్రామం జాతీయ రహదారి ప్రక్కన ఈనెల 28వ తేదీన తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో జరుగు రాష్ట్ర స్థాయి టీడీపీ-జనసేన ఉమ్మడి భారీ బహిరంగ సభ ప్రాంగణాన్ని పరిశీలించిన తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ వలవల మల్లిఖార్జున రావు (బాబ్జి). ఇదే వేదిక నుండి ఎన్నికలకు సంబంధించి ఉమ్మడి మేనిఫెస్టో అభ్యర్థుల ఎన్నిక తెలియజేసే అవకాశాలు ఉన్నాయంటూ నాదెళ్ల మనోహర్, అచ్చెన్నాయుడు తెలియచేశారని ప్రాంతీయ మాధ్యమాలలోచక్కర్ల కొడుతున్నాయి.ఈనేపథ్యంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉందని పలువురు నేతలు ముచ్చటిస్తున్నారు. ఇరు పార్టీల వారు సభా వేదిక ను, అక్కడఏర్పాట్లను సమీక్షిస్తున్నారు. ఈ క్రమంలోనే తెలుగుదేశం నాయకులు ముఖ్య నేతలు సభాస్థలికి వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గొర్రెల శ్రీధర్, పోతుల అన్నవరం, పరిమి రవికుమార్, కిలపర్తి వెంకటరావు, పట్నాల రాంపండు, దాసరి అప్పన్న, వాడపల్లి సుబ్బరాజు, గంధం సతీష్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యం

నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ 'బొరగం'

బుట్టాయగూడెం,మేజర్న్యూస్ :రాష్ట్రంలోజగన్ రెడ్డి పాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యం అయిందని తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ బొరగం శ్రీనివాసులు విమర్శించారు. మండలంలోని ముప్పినవారిగూడెం గ్రామంలో స్థానిక స్వపరిపాలన - ఆత్మవిశ్వాసం -ఆత్మగౌరవం కరపత్రాలను నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా బొరగం మాట్లాడుతూ సర్పంచ్‌ల అదికారాలను కాల రాసారని మంచిపడ్డారు. తెలుగుదేశం అధికారంలోకి రాగానే తగిన గౌరవం కల్పిస్తామని,వారిఅధికారాలనువారుస్వేచ్ఛగాఉపయోగించుకునేలా పరిపాలన ఉంటుందని తెలియజేశారు. స్థానిక ప్రజా ప్రతినిధుల గౌరవ వేతనం దేశంలోనే అతి తక్కువని తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ గౌరవ వేతనాన్ని పెంచుతామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చినట్లు చెప్పారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ పటిష్టతకు తెలుగుదేశం పార్టీ చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాబోయే ఎన్నికల్లో తమకు మద్దతు తెలియజేయలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు పల్లోతు నాగబాబు,రాష్ట్ర ఎస్టీసెల్‌కార్యదర్శిలుసున్నం నాగేశ్వరరావు, మొడియం సింగరాజు,పార్లమెంట్ రైతు కార్యదర్శి గద్దె అబ్బులు, పసుమర్తి భీమేశ్వరరావు,మాటూరి ముసలయ్య, వరక కృష్ణంరాజు, పల్లోతు రాంబాబు, మడకం రామకృష్ణ, మడకం కనపరాజు, పాయం అరుణ్, కుంజం పండు తదితరులు పాల్గొన్నారు.

హీల్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న శాంత బయోటెక్ వ్యవస్థాపకులు డా.వరప్రసాద రెడ్డి

అగిరిపల్లి,మేజర్న్యూస్: హీల్ సంస్థ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాంత బయోటెక్ వ్యవస్థాపకులు డా.కెఐ,వరప్రసాదరెడ్డి పాల్గొన్నారు.ఈసందర్భంగాడా'రెడ్డి మాట్లాడుతూ హీల్ క్యాంపస్‌ను సందర్శించడం పట్ల హర్షం వ్యక్తంచేస్తూ,హీల్ వ్యవస్థాపకుడు డా' కోనేరు సత్య ప్రసాద్ గొప్ప దృక్పథం కలిగిన అసాధారణ వ్యక్తి అని,డా.ప్రసాద్ భగవంతుడు ఎన్నుకున్నవ్యక్తిని, కొందరిలాగే తనపనిద్వారా సమాజాన్ని ఉద్ధరించడా నికి అంకితమ య్యారని డావరప్రసాద్ వ్యాఖ్యానించారు.ఆరోగ్యం మరియు విద్యయొక్క ప్రాముఖ్యతను కూడా అతను నొక్కి చెప్పాడని,డా. ప్రసాద్ యొక్క విజన్ మరియు హీల్ దాని ప్రశంసనీయ ప్రయత్నాలకు ప్రశంసలు అందుకుందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో క్యాంపస్‌లను ఏర్పాటచేయడం లో డాక్టర్ వరపరసద్ రెడ్డి ఆమోదం, భారతదేశాన్ని మెరుగైన ప్రదేశంగా మార్చడంలో హీల్ వంటి కార్యక్రమాల ప్రాముఖ్యతనునొక్కిచెబుతుందని పేర్కొన్నా రు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి తాతినేని లక్ష్మి, కోశాధికారి మార్గాన్ని రామచంద్ర రావు,క్యాంపస్ చైర్మన్ పిన్నమనేని ధన ప్రకాష్, సీఈవో కూరపాటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కోడి రామకృష్ణ వర్ధంతి

పాలకొల్లు,మేజర్న్యూస్: శతాధిక చిత్రాల దర్శకుడు కోడి రామకృష్ణ వర్ధంతి స్థానిక మారుతి సినిమా హాలులో ఘనంగా నిర్వహించారు.దేవి,అమ్మోరు, అరుంధతి వంటి గొప్ప చిత్రాలకు దర్శకత్వం వహించి పాలకొల్లు గొప్ప తనాన్న ప్రపంచ స్థాయి కి తీసుకెళ్ళి న గొప్ప దర్శకుడు కోడి రామకృష్ణ అని కొనియాడారు.ఈ కార్యక్రమం లో మేడికొండ శ్రీనివాసరావు, కోడి రామకృష్ణ చిన్న నాటి స్నేహితుడు కొయ్యాన సూర్యనారాయణ, విటాకుల వెంకటరమణా రావు,బోనం మునసబు,మెండెల్ పెద్ద, దియేటర్ మేనేజర్ దేవళ్ళ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

నాసిరకం కూరగాయలు సప్లై చేస్తున్న కాంట్రాక్టర్‌ని అరెస్ట్ చేయాలి

ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షులు మొడియం శ్రీనివాస్ డిమాండ్

జీలుగుమిల్లి, మేజర్ న్యూస్: గిరిజన ఆశ్రమ బాలురు వసతి గృహానికి నాసిరకం నిత్యవసర సరుకులు చికెన్ సప్లై చేసే కాంట్రాక్టర్ ను తక్షణమే అరెస్ట్ చేయాలని ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షులు మొడియం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులతో కలిసి ఆయన స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సోమవారం వసతి గృహంలోని నాసిరకం చికెన్ తిని 42 మంది విద్యార్థులు అస్వస్థకు గురై కోలుకున్న విద్యార్థులను పరామర్శించినట్లు వెల్లడించారు. విద్యార్థులు అనారోగ్యానికి కారకులైన నిత్యవసరసరకుల సప్లై చేసే వ్యక్తి కారణమని అన్నారు. తాము హాస్టల్ సందర్శించే సమయంలోనే వచ్చిన వ్యానులో నాసిరకం కుళ్ళిన కూరగాయలను సప్లై చేసేందుకు తీసుకురావడం తాము గుర్తించామని అన్నారు. బినామీ పేర్లతో గత 20 ఏళ్లుగా కాంట్రాక్టులు పొంది అధికారులకు మామూలు ఇస్తూ నాసిరకం కూరగాయలు పనికిరాని చికెన్ సప్లై చేసి గిరిజన విద్యార్థుల ఆరోగ్యంతో కాంట్రాక్టర్ చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. కాంట్రాక్టర్ పై విచారణ చేసి తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గిరిజన విద్యార్థులకు సరైన వసతులు కల్పించిని అధికారుల పై తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు పునరావతం కాకుండా అధికారుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. అనంతరం వసతిగృహం వార్డెన్, హెచ్ఎం తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఐక్య కార్యాచరణ కమిటీ వైస్ చైర్మన్ కుర్సం దుర్గారావు ప్రధాన కార్యదర్శి సోదెం ముక్కయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ తెల్లం రవి ప్రసాద్ జీలుగుమిల్లి మండల ఏఎస్ పి అధ్యక్షులు పూనం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సూట్ కేస్‌లో బంగారం చోరీపై కేసు నమోదు

టి.నరసాపురం,మేజర్న్యూస్ : బంగారం చోరీపై కేసు నమోదు చేసి నట్లుగా ఎస్ఐడి దుర్గా మహేశ్వర రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బొర్రంపాలెం గ్రామానికి చెందిన కొనకళ్ళ అచ్యుతర రావు తన ఇంటిలో సూట్ కేసులో పెట్టిన 6 కాసుల బంగారపు హారం ఈ నెల 12వ తేదీన చూసుకొనగా కనిపించలేదు. అదే గ్రామానికి చెందిన దొడ్డా సత్యనారాయణపై అనుమానంతో ఫీర్యాదు చేయగా గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

వేరు వేరు ఘటనలో ఒకరు మృతి, మరొకరికి గాయాలు

భీమడోలు,మేజర్న్యూస్:భీమడోలు పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం నమోదైన రెండు వేరు,వేరు కేసుల్లో ఒకరు మృతిచెందగా, మరొకరు గాయాల పాలయ్యారు. భీమడోలు ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల మేరకు భీమడోలు గ్రామానికి చెందిన కాపల్లి కుసుమ హరనాథ వెంకటరాజు(63) లారీ డ్రైవర్ గా పని చేస్తున్నారు. ఆరోగ్యం బాగుండని కారణంగా ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈనేపథ్యంలోఆర్థికఇబ్బందులు ఎదురుకావట తో మనస్థాపం చెందారు. ఈనెల 17వ తేదీన ఇంట్లో ఉన్న గడ్డి మందును తాగారు. దీనిని గమనించిన ఆయన కుటుంబ సభ్యులు చికిత్స కోసం ఏలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం చనిపోయారు. ఆయన భార్య ఫిర్యాదు మేరకు భీమడోలు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అక్కడ నుంచి బంధువుల మోటార్ సైకిల్‌పై బుధవారంద్వారకాతిరుమల దేవస్థానానికి బయలుదేరారు. మార్గమధ్యంలో జాతీయ రహదారిపై గల భీమడోలు కనకదుర్గ దేవాలయం సమీపంలో వారు ప్రయాణిస్తున్న మోటారుసైకిల్ వెనుక నుంచి వస్తున్న ట్రక్కు ఢీకొంది. ట్రక్కు డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా ప్రమాదం చోటు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన శ్రావణిని చికిత్స కోసం ఏలూరు వైద్యశాలకు తరలించారు. ఆమె భర్త ఫిర్యాదు మేరకు భీమడోలు పోలీసులు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆటో, క్యాబ్ వాహనాలపై ఈ - చలానాలు రద్దు చేయాలి

ఏలూరు,మేజర్ న్యూస్: ఈ చలానాలను రద్దు చేయాలని, ఆటో, క్యాబ్ వాహనాలపై విధించిన ఈ-చలనాలను రద్దు చేయాలని స్టాప్ లైన్ సీసీ కెమెరాలను క్రమబద్ధీకరించాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ శివాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం పోలినాయుడు డిమాండ్ చేశారు. ఏలూరు పాత బస్టాండ్ సెంటర్లో అసంబద్ధంగా ఏర్పాటుచేసిన సిగ్నల్స్, స్టాప్ లైన్ క్రమబద్ధీకరించాలని సీసీ కెమెరాలు నుండి విధించే చలానాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఏలూరు నగరంలోని ఆటో, రవాణా రంగ కార్మికులందరికీ సంక్షేమ చట్టాన్ని చేయాలని, కేరళ, తమిళనాడు తరహాలో వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రిలే నిరాహార దీక్షల శిబిరానికి సిపిఎం పార్టీ ఏలూరు జిల్లా కార్యదర్శి ఏ రవి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్ వీడి ప్రసాద్, సిఐటియు నాయకులు బి సోమయ్య, బి జగన్నాథం, వి సాయిబాబు, కే విజయలక్ష్మి, రైతు సంఘం నాయకులు కే శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పిల్లి రామకృష్ణ, చేతివృత్తుల దారుల సంఘం జిల్లా నాయకులు మీ ఆదిశేషు, కెవిపిఎస్ నాయకులు ఎం ఇసాక్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ జానుబాబు రిలే నిరాహార దీక్షల శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడారు. రిలే నిరాహార దీక్షల శిబిరంలో పాల్గొన్న డ్రైవర్లకు మద్దతు తెలియజేశారు. మొదటిరోజు రిలే నిరాహార దీక్షలను సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ లింగరాజు నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు. ఈ-చలానాల రద్దు కోసం జరుగుతున్న పోరాటంలో భాగంగా ఫిబ్రవరి-22, 23 తేదీలలో రిలే నిరాహార దీక్షలకు ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి జే గోపి జిల్లా నాయకులు సిహెచ్ అమర్ కుమార్, బుద్ధ నాగ సూరిబాబు, మెరుగు రాఘవ, సింహాద్రి మాణిక్యాలరావు, బొడ్డు వరప్రసాద్, సందీప్ నాయకత్వం వహించగా వివిధ స్టాండ్ల నుండి వచ్చిన డ్రైవర్లు సంఘీభావాన్ని తెలియజేశారు.

గ్రంథాలయానికి ఇండియన్ బ్యాంక్ వాటర్ ఫిల్టర్ బహుకరణ

తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగా రాలని, పోటీ పరీక్షలకు తర్ఫీదు పొందే విద్యార్థిని,విద్యార్థులు తప్పనిసరిగా గ్రంథాల యాలను సందర్శించి తమ విజ్ఞానాన్ని పెంపొందించు కోవాలని ఇండియన్ బ్యాంక్‌జోనల్‌మేనేజర్ పిఎస్ఎస్ సుధాకర్‌రావు చెప్పారు. గురువారం స్థానిక గ్రంథాలయానికి ఇండియన్ బ్యాంక్ తరఫున బ్లూ స్టార్ నూతన వాటర్‌ఫిల్టర్‌ను ఆయన బహుకరించి ,ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రంథాలయానికి వచ్చే వృద్ధులు విద్యార్థిని,విద్యార్థులకు రాబోయే వేసవి దాహార్తిని తీర్చేందుకు చల్లని నీటిని అందించాలని ధ్యేయంతో వాటర్ ఫిల్టర్‌ను ఇచ్చామని ఆయన చెప్పారు.ఈ సందర్భంగా గ్రంథాలయ గ్రేడ్ వన్ లైబ్రేరేరియన్ వానపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠకులకు ఎటువంటి ఇబ్బంది కలక్కుండా అవసరమైన బుక్స్ అందుబాటులో ఉంచడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ పిఎల్ నరసింహారావు,అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ బి.రఘురాం, బ్యాంక్ మేనేజర్ ఎస్‌నిహారిక, ఏయం.వైయశ్వంత్,మేనేజర్ ఎస్ పాత్ర, గ్రంథాలయ పాఠకులు విద్యార్థిని.విద్యార్థులు,వృద్ధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గోదత్తత, గోదానము నిలుపుదల

ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్: చిన్న వెంకన్న ఆలయ గోశాల నందు పశువైద్యాధికారి సూచనల మేరకు గో" దత్తత మరియు గోదానములను లంపి స్కిన్ వ్యాధి, గాళ్ల వ్యాధులు తీవ్రంగా వ్యాపించుచున్నందున స్వామి వారి గోశాల నందు గోదానము, గోదత్తత ఈనెల 22వ తేదీ నుండి నిలుపుదల చేయనున్నట్లు ఆలయ ఈవో వేంద్ర త్రినాధరావు తెలిపారు. సదరు వ్యాధులు తగ్గిన తరువాత "గో దత్తత ఇచ్చుట, గోదానము" తీసుకొనుట జరుగునని తెలియపరిచారు.

ప్రతి పనికి రేటు కట్టి ప్రజలను పీడిస్తున్న జాలిపూడి సర్పంచ్

జిల్లా అధికారులకు గ్రామస్తులు ఫిర్యాదు

ఏలూరు కార్పొరేషన్, మేజర్న్యూస్: జాలిపూడి సర్పంచ్ వీది నవ్యపై గ్రామస్థులు ఫిర్యాదు చేసారు. ప్రతి పనికి రేటు కట్టి మరీ వసూలు చేస్తుందని వాపోయారు. పేదలని కనీసం కనికరం లేకుండా చేతులు తడుపుతేనే గ్రామ పంచాయతీలో పనులు అవుతాయి అనేసరికి చేసేదేమిలేక వారందరు ఫిర్యాదు చేయడానికి దెందులూరు శాసనసభ్యులు క్యాంపు కార్యాలయానికి వెళ్లారు ఫిర్యాదు దారులందరు పీఎం విశ్వకర్మ లబ్ధిదారులు కావడంతో జనరల్ మేనేజర్, ఇండస్ట్రీస్ వి అదిశేషుకి చరవాణి ద్వారా యం.యల్.ఎ క్యాంపు కార్యాలయం సిబ్బంది సమాచారం అందించారు.

అనంతరం జి.యం ఇండస్ట్రీస్ సూచన మేరకు సుమారు 40 మంది పీఎం విశ్వకర్మ లబ్ధిదారులు జిల్లా గ్రామ పంచాయతీ అధికారి కార్యాలయానికి వెళ్లి విశ్వకర్మ రుణాలు పొందే విషయంలో సర్పంచ్ చరవాణికి వచ్చే ఓటీపీ చెప్పడానికి ఒకొక్క లబ్ధిదారుల నుంచి రూ 500/- డిమాండ్ చేస్తుందని డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్ ముందు తమ గోడు చెప్పుకొని సర్పంచ్ వి. నవ్యపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసారు. డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్ స్పందిస్తూ ఫిర్యాదు వివరాలు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లి తదుపరి చర్య తీసుకుంటామని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం ఉచితంగా అమలు చేస్తుందని, లబ్దిదారులు డబ్బులిచ్చి మోసపోవద్దని అన్నారు. ఫిర్యాదు ఇచ్చిన వారిలో లక్ష్మి, రోజా, ధనలక్ష్మి తదితరులు ఉన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

టి.నరసాపురం,మేజర్న్యూస్ : అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి నట్లుగా ఎస్ఐడి దుర్గా మహేశ్వర రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బండివారి గూడెం గ్రామ శివార్లలో గల ఎర్ర కాలువ నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే సమాచారంతో తన సిబ్బందితో గురువారం దాడి చేసి ఇసుక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

ఆశ్రం ఆసుపత్రిలో డి-అడిక్షన్ సెంటర్ ప్రారంభం

ఏలూరు,మేజర్న్యూస్: మాదకద్రవ్యాల వినియోగాన్ని నియంత్రించడం ద్వారా డ్రగ్స్ రహిత సమాజ రూపకల్పనకు ఆశ్రం హాస్పిటల్ డి-అడిక్షన్ సెంటర్‌ను ప్రారంభించింది. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో జాయింట్ డైరెక్టర్,అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు గురువారం ఆశ్రం ఆసుపత్రిలో ఆశ్రం మెడికల్ కాలేజ్,హాస్పిటల్ మనోరోగచికిత్స విభాగం ప్రత్యేక డి-అడిక్షన్ సెంటర్‌ను ప్రారంభించారు. సేవల్లో డ్రగ్ ప్రొఫైల్, 24 గంటలు డాక్టర్,నర్సింగ్ సౌకర్యాలు రక్త పరీక్షలు,పోషకాహారం, కౌన్సెలింగ్,గ్రూప్ థెరప